## క్లుప్తంగా

### 15నుంచి వేసవి శిక్షణ తరగతులు

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని పోచంపల్లి, జూలూరు, పిలాయిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15నుంచి వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు ఎంఈఓ పి. ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న వారికి యోగ, ధ్యానం, చెస్, క్యారం, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్‌తో పాటు అవుట్‌డోర్ ఆటలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
**రామన్నపేట :** వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి ఎంఈఓ గవ్వా జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఇంద్రపాలనగరం, వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15నుంచి వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.
**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15నుంచి వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సబితా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.
**తుర్కపల్లి :** తుర్కపల్లి, మాదాపూర్, దత్తాయిపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ వి. మాలతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరంలో యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్(క్యారమ్, చెస్) డ్రాయింగ్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రై వేట్ పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### కరపత్రం విడుదల



కరపత్రం ఆవిష్కరిస్తున్న దివ్యాంగులు

**వలిగొండ :** దివ్యాంగుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16, 17 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని దివ్యాంగుల కమిటీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బజార్, బర్ల పార్వతి, ఎదురుగట్ల రవి, ఎదురుగట్ల సలామిటి, ఎదురుగట్ల ఆనంద్ రావు, ఎదురుగట్ల అంజమ్మ, కొమరమ్మ, కసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ సంఘం సభ్యులు

**రామన్నపేట :** మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన కూనూరు యాదయ్య ఇటీవల మృతి చెందాడు. గౌడ సంఘం తరఫున ఆదివారం మృతుడి కుటుంబానికి రూ. 1,04,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
**మోత్కూర్ :** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అంతటి ఏలేందర్ (35) ఇటీవల మృతి చెందాడు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002- 03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రూ.32వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.
**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన మునుకుంట్ల ధనుంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల నరేశ్, మర్రి పాండురెడ్డి, మద్ది తశ్వన్‌రెడ్డి, వరికుప్పల బాలకృష్ణ, రాజు, బి. నర్సింహ, దోసపాటి మధు, కాసుల గోపి, వంగూరు రవి, బీమగారి నాగరాజు, రవి పాల్గొన్నారు.

### ఉత్సవాలకు ముస్తాబు

**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం వార్షిక ఉత్సవాలకు ముస్తాబైంది. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12న సీతారాముల కల్యాణం, 13న ఆలయం చుట్టు బండ్ల ప్రదక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలను జయప్రదం చేయాలివార్షిక ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ నారబోయిన వెంకటేశం అన్నారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆలయ అర్చకులు కాటూరి వెంటకాచార్యులు, సీతారామ శర్మ, కొండపాక నర్సింహాచార్యులు, కమిటీ సభ్యులు సోమరెడ్డి మాదవరెడ్డి, సత్తోజు అనంతచారి పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి సన్నద్ధం

- మండలంలో 22నర్సరీల్లో మొక్కల పెంపకం
- ప్రతి గ్రామంలో 5వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు
- 1.10లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం



మైలార్‌గూడెం నర్సరీలో ఏపుగా పెరిగిన మొక్కలు

**యాదగిరిగుట్ట రూరల్:** రాష్ట్రంలో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతోంది. గత ప్రభుత్వం తెలంగాణ హరితహారం పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటుతోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. యాదగిరిగుట్ట మండలవ్యాప్తంగా ఉన్న 22 నర్సరీల్లో మొక్కలను పెంచుతున్నారు. ప్రతి గ్రామంలో 5వేల మొక్కల చొప్పున మండలవ్యాప్తంగా 1.10లక్షల మొక్కలను నాటేందుకు అధికారులు ప్రణాళికలను రూపొందించారు. గత నవంబర్‌లో మొక్కల కోసం నర్సరీల్లో ఉపాధి హామీ కూలీలచే బ్యాగుల్లో మట్టిని నింపి, విత్తనాలు నాటగా, ప్రస్తుతం అవి మొక్కలుగా ఎదిగి నాటడానికి సిద్ధంగా ఉన్నాయి.

**నర్సరీలో పెంచుతున్న మొక్కలు**

నర్సరీల్లో అటవీ మొక్కలైన వేప, అల్లనేరేడు, కానుగ, గుల్మొహర్, రేయిన్ ట్రీలు, పూలమొక్కలల్లో మల్లె, కనకంబరాలు, గులాబి, మందార, పండ్ల మొక్కల్లో దానిమ్మ, నిమ్మ, సీతాఫలం, కర్జూర, బాదం, ఈత, తదితర మొక్కలు పెంచుతున్నారు.

**మొక్కల సంరక్షణకు చర్యలు**

ప్రస్తుతం ఎండలు ముదరడంతో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను కాపాడడానికి, వాటి సంరక్షణకు, ప్రతి నర్సరీల్లో షేడ్ నెట్‌లను ఏర్పాటు చేశారు. షేడ్ నెట్‌లతో మొక్కలపై ఎండ తీవ్రత పడకుండా, మొక్కలు చనిపోకుండా కాపాడతాయి. అదేవిధంగా ఈ మొక్కలకు ఎల్లప్పుడు నీటిని అందించడానికి వన నిర్వాహకుడిని ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి, ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం**



వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటడాని ఏర్పాట్లు చేస్తున్నాం. మొక్కల సంరక్షణకు, ఎల్లప్పుడు చర్యలు తీసుకుంటూ, నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నాం. నాటిన మొక్కలను కూడా సంరక్షించే విధంగా నిర్వాహకులను ఏర్పాటు చేస్తాం.వర్షాలు పడగానే, జూన్ రెండవ వారంలో మొక్కలు నాటే ప్రక్రియ కొనసాగుతుంది.

– కె.నవీన్ కుమార్, యాదగిరిగుట్ట ఎంపీడీఓ

## కొనసాగుతున్న సుందరీకరణ పనులు

**భూదాన్‌పోచంపల్లి:** పోచంపల్లికి ఈ నెల 15న సుందరీమణులు వస్తున్న నేపథ్యంలో స్థానిక టూరిజం పార్కులో సుందరీకరణ పనులను అధికారులు రాత్రింబవళ్లు చేస్తున్నారు. మగ్గాల లైవ్ డెమాన్‌స్ట్రేషన్ ప్రదర్శించే మ్యూజియం లోపలి గదుల్లో సిరీస్ మూమెంట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం వరకు పనులన్నింటినీ పూర్తిచేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. 14న ఉన్నతాధికారులు మరోసారి సందర్శించి ట్రయల్‌రన్ చేయనున్నారు. గుంతలమయమైన రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద మెయిన్‌రోడ్డుపై కాంక్రీట్ పనులు చేపట్టారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి టూరిజం పార్కు వరకు వీధి లైట్లు వేస్తున్నారు.



పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్డుపై వీధి లైట్లు వేస్తున్న సిబ్బంది

## కొనపురి రాములుకు నివాళి

**వలిగొండ :** మండలంలోని దాసిరెడ్డి గూడెంగ్రామంలో ఆదివారం కొనపురి రాములు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, మమత నరేందర్ రెడ్డి, కవిత, కిరణ్ రెడ్డి, పైళ్ల భీమార్జున్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళి

**బొమ్మలరామారం :** పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ మురళీనాయక్‌కు మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం రాత్రి గిరిజన బంజార నాయకులు కొవ్వొత్తు లు వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాచ్యా నాయక్, రాజన్నా యక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, మోహన్ నాయక్, బాలునాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకుల

**భారత జవాన్ల కోసం ప్రత్యేక పూజలు**

**భువనగిరి:** దేశంలోని త్రివిధ దళాల సైనికులకు మనోధైర్యం కల్పించాలని కోరుతూ శ్రీ రామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ దక్షిణేశ్వర స్వామి, శ్రీ కన్యకపరమేశ్వరీ ఆలయం, ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయదశరథ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణకమిటి అధ్యక్షుడు రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, మంచికంటి వెంకటేశం, వెంకటరమణ, చీకటిమల్ల రాములు, మహేష్, సంతోష్, సురేందర్, సతీష్,సతీష్‌రెడ్డి, రాజేష్, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** కశ్మీర్‌లో దేశం కోసం పోరాడుతున్న భారత జవాన్లు సురక్షితంగా, క్షేమంగా ఉండాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆదివారం పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, నాయకులు సుర్కంటి రంగారెడ్డి, గంజి బస్వలింగం, మేకల చొక్కారెడ్డి, గొలనుకొండ ప్రభాకర్, గంగదేవి విజయ్, వంగూరి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మోత్కూర్:** మున్సిపల్ కేంద్రంలోని హరివిద్యాలయం పాఠశాలకు చెందిన 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, విష్ణుమూర్తి, రవి, గట్టు వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు దబ్బేటి సోంబాబు గౌడ్ , బద్దం శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ జలాల్, గాదనబోయిన నాగరాజు, అవిశెట్టి ప్రభాకర్, బత్తిని ప్రభాకర్ గౌడ్, అన్నదాస్ రాజేశ్వర్, శశికళ, జాయిని సంధ్య, సరిత, రజిత, శ్రీలత, స్వాతి, సునీత, శ్రీనివాస్, సురేష్, రమేష్, కుమార్, శివపూర్ణ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాండు పాల్గొన్నారు.
**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009–10 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొత్త మహదేవరెడ్డి, నరసింహా రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, సుధారాణి, రూపను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లం నవీన్, తవిటి రాజు, మక్తాల అనిల్, క్రాంతి, మధు, ప్రశాంత్, వెంకటేష్, విద్యాసాగర్, రాజేష్, ప్రభాకర్, సతీష్, సునీత, అనిత, మమత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు



ఆత్మకూరు(ఎం) : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని జనగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,క్రిష్ణ ,శేఖర్, వేణు, మహేష్, సలీమా నాగభూషణంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం : జనగాంలో

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**మోత్కూర్ :** ఈ నెల 20 తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ల నరసింహ పాల్గొని మాట్లాడారు. ఎన్నో త్యాగాలు ,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం తగదన్నారు. దేశవ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎస్కే శ్రీను, ఉపాధ్యక్షుడు కందుకూరి నరసింహ, శ్రీశైలం, దాసరి నరసింహ, నరసింహ, చేకూరి శ్రీశైలం,బండారు రాజా, అంబటి నరసింహ, నామ శివ ,లతీఫ్ , సంజీవ, అంకమ్మ, జంగా సతీష్, రాంపాక పరశురాములు, శ్రీరాములు పాల్గొన్నారు.

### బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

**రామన్నపేట :** మండల కేంద్రంలోని శ్రీ బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. వేడుకల్లో మోటె లక్ష్మన్, ఈతాపుల రాజు, ఆలయ చెర్మన్ మోటె మల్లేష్, మాజీ ఎంపీటీసీ నర్సింహ, బీరప్ప, మిర్యాల మల్లేశం, క్రిష్ణ, మోటె అంజయ్య, సిందం లింగయ్య, బండ లింగస్వామి, సిర మహేష్, మోటె రమేష్, బెడిత లింగస్వామి, కడగంచి అయిలయ్య, జంగయ్య, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**భూదాన్‌పోచంపల్లి :** విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ సింధు చిట్టబోయిన అన్నారు. ఆదివారం మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో స్టూడెంట్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, వైఖరుల అవగాహన అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విజయాలు సాధిస్తారన్నారు. ఆలోచన విధానం ప్రవర్తన అనే అంశంపై సైకాలజిస్ట్ రాజేశ్వరీ జస్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిట్టబోయిన సింధు

## వైభవంగా నృసింహ స్వామి జయంతి



కలశ పూజ చేస్తున్న ఆలయ పండితులు

**వలిగొండ :** మండలంలోని వెంకటాపురంలో గల మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ నృసింహ స్వామి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఊరేగింపు సేవ, 108 కలశాలతో అభిషేకం, స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కొత్త వెంకటేశం, బోధ సుదర్శన్, తోట నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీ.. ముగ్గురికి గాయాలు

**ఆలేరురూరల్ :** రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం రాత్రి ఆలేరులో జరిగింది. వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణంలోని కందిగడ్డ తండా శివారులోని చౌదరి దాబా వద్ద భువనగిరి నుంచి జనగాం వైపు ప్యాసింజర్‌తో వెళ్తున్న ఆటో, రాంగ్ రూట్‌లో వస్తున్న ఆటో రెండు ఢీ కొన్నాయి. ఆటోలో వెళ్తున్న ప్యాసింజర్ చింత లక్ష్మికి కాలు విరగగా, ప్రసాద్, అన్నపూర్ణకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను జనగాంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రజనీకర్ తెలిపారు.

## నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

**రామన్నపేట :** మండలంలోని సిర్నెముల గ్రామ నీటి సంరక్షణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల ప్రవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చల్ల యాదయ్య, మస్కు బాబు, చలమల్ల గోవర్దన్ ప్రధాన కార్యదర్శిగా ఆవుల భగవంతం, సహాయ కార్యదర్శులుగా బోయిని మల్లేశం, బాలరాజు, అంజయ్య కోశాధికారి బండ జగన్మోహన్‌రెడ్డి సభ్యులుగా నోముల స్వామి, సుర్వి సతీష్, నోముల శంకర్, పల్లెర్ల రవీందర్‌రెడ్డి, నోముల విష్ణు, బాలక్రిష్ణ, సుర్వి మల్లేశం, నోముల వంశీ, ముత్యాల శివ, ఆవుల శ్రీధర్, కట్ట కుమార్, ము త్యాల రమేష్, దాసరి శ్రవన్, నోముల గణేష్, బత్తిని ఉపేందర్, గౌరవ సలహాదారులుగా బో యిని ఆనంద్, నర్సింహ, ఉపేందర్, సత్యనారాయణ, సత్యప్రకాష్, క్రాంతి కుమార్, యా దగిరి, పర్వతాలు, చిరంజీవి, నవీన్ ఎన్నికయ్యారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

**ఆలేరురూరల్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వస్పరి స్వామి, ఆర్.ఐ బద్రయ్య, ఏఈఓ శివకుమార్, కార్తీక్, నందన్ తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పల్లెపహాడ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే మల్లేశం, నాయకులు గజెల్లి శంకర్, పెంటయ్య, సురేష్, వెంకటయ్య, భిక్షమయ్య, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సంక్షేమ పథకాలు అందించాలి

**మునుగోడు:** గ్రామాల్లో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్జ రామచంద్రం, బొల్గూరి నర్సింహ కోరారు. ఆదివారం మండలంలోని పులిపలుపుల, పలివెల గ్రామాల్లో నిర్వహించిన సీపీఐ గ్రామ మహాసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గొసుకొండ లింగయ్య, మాజీ ఎంపీపీ మాదగోని సాయిలు, గోసుకొండ కృష్ణయ్య, వెంకన్న, ఎల్లయ్య, భాస్కర్, ెయాదయ్య, యాదయ్య పాల్గొన్నారు.

# ఆదివారం వస్తే అవస్థలే..

- ప్రతి వారం తంగడపల్లి జంక్షన్ మూసివేత
- రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు



జాతీయ రహదారిపై మూసివేసిన తంగడపల్లి జంక్షన్

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణం హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారికి ఇరువైపుల ఉంది. అయితే హైవేపై ప్రతి ఆదివారం రద్దీ ఎక్కువ ఉంటుండడంతో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు పట్టణంలోని తంగడపల్లి చౌరస్తా వద్ద గల జంక్షన్‌ను మూసివేస్తున్నారు. దీంతో జాతీయ రహదారి నుంచి తంగడపల్లి చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జంక్షన్ మూసివేయడంతో తంగడపల్లి చౌరస్తాకు రావడానికి రెండు కిలోమీటర్లు చుటట్టూ తిరిగిరావాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. జంక్షన్ మూసివేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

**ఇబ్బంది పడుతున్నాం**



ప్రతి ఆదివారం తంగడపల్లి చౌరస్తా మూసివేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. జంక్షన్ మూసివేత కారణంగా చుట్టూ రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్తున్నాం. జంక్షన్ మూసివేత మూలంగా మాకు అదనంగా రెండు కిలోమీటర్ల దూరం పెరుగుతుంది.

– ముటుకుల్లోజు రాఘవాచారి, తంగడపల్లి

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి**



ప్రతి ఆదివారం తంగడపల్లి క్రాస్ రోడ్ జంక్షన్ మూసివేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి రాకపోకలు సాగించాలంటే నరకం అనుభవిస్తున్నాం. చుట్టూ తిరిగి రోడ్డు దాటలేక పనులను వాయిదా వేసుకుంటున్నాం. జంక్షన్ మూసివేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం.

– గోశిక పురుషోత్తం, చౌటుప్పల్

# ప్రతి రైతుకూ విశిష్ట సంఖ్య

- 14 అంకెలతో గుర్తింపు కార్డు జారీ
- సొంత భూమి ఉన్నవారే అర్హులు
- రైతువేదికల్లో కొనసాగుతున్న రైతుల వివరాల సేకరణ




**అడ్డగూడూరు :** ఆధార్ తరహాలో రైతులకూ గుర్తింపు కార్డులు రానున్నాయి. సాగు భూమి ఉన్న ప్రతి రైతుకూ 14 అంకెల విశిష్ట సంఖ్య(యునిక్ ఐడీ)తో గుర్తింపు కార్డు జారీ చేసేందుకు యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఈనెల 5వ తేదీ నుంచి అన్ని రైతు వేదికల్లో అధికారులు రైతుల వివరాలు సేకరిస్తున్నారు.

**డిజిటలైజేషన్ చేయాలన్న ఉద్దేశంతో..**

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న ప్రతి రైతుకూ యునిక్ కోడ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. భూమి ఉన్న ప్రతీ రైతు వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తారు. సేకరించిన భూ యజమానుల వివరాలు, రైతు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేసి రైతుకు గుర్తింపు నంబర్ కేటాయిస్తారు. రైతు విశిష్ట సంఖ్యను పొందేందుకు ఆధార్, భూ యాజమాన్య పాస్‌బుక్ ఆధార్‌కార్డుకు లింక్ చేయబడిన, మొబైల్ నంబర్ తీసుకుని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

**వివరాలు సమర్పించాలి**



పథకాలకు యునిక్ కోడ్ ప్రామాణికం కానుంది. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువులు, రాయితీలు, పంటల బీమా, రుణాలు పొందడం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ సంఖ్య తప్పనిసరి కానుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఈ సంఖ్యతో ఎలాంటి సంబంధం ఉండదు. రైతులందరూ తమ వివరాలు సమర్పించాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు.

– పాండురంగాచారి, అడ్డగూడూరు మండల వ్యవసాయ అధికారి